# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 76 పేజీలు - 6 శనివారం 08 ఫిబ్రవరి 2025


## తిరుమలలో దంపతులు బలవన్మరణం

**తొలి అక్షరం/తిరుమల:** తిరుమలలో ఎవరూ ఊహించని ఘోరం జరిగింది. ఆపదమొక్కులవాడు కొలువుదీరిన తిరుమల కొండపై దంపతులు బలవన్మరణానికి పాల్పడిన ఘటన కలకలం సృష్టించింది. తిరములలోని నందకం అతిథి గృహంలో దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. గెస్ట్‌హౌస్‌లోని రూమ్. నం.203లో తిరుపతి అబ్బన్న కాలనీకి చెందిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు నాయుడు(60), ఆయన భార్య అరుణ(55) చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకున్నారు.ఈ దంపతులు గురువారం ఉదయం రూమ్ తీసుకున్నారు. అయితే, వారు రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో టిటిడి సిబ్బందికి అనుమానమొచ్చి కిటికీలు తెరిచి చూశారు. దాంతో వారు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు వెల్లడి కావాల్సి ఉంది. కేసు పోలీసుల దర్యాప్తులో ఉంది.



- పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది
- ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్

# మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే...

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 7:** రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని వివరాలు 2లో

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

- పక్కాగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- ఆప్ నేత కేజ్రీవాల్ ఆరోపణలపై రంగంలోకి ఎసిబి
- ఎసిబి రాకను అడ్డుకున్న ఆప్ నేతలు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు భాజపా ఎరవేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఈ నెల 5న ఢిల్లీ ఎన్నికలు జరగగా 8న శనివారం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇందుకు ఇసి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 70 స్థానాలు ఉన్న అసెంబ్లీలో బిజెపి, ఆప్ మధ్య పోటాపోటీ జరిగింది. ఎగ్జిట్ పోల్ సర్వేలన్నీ బిజెపికి అనుకూలంగా ఉన్నాయని వెల్లడించాయి ఈ క్రమంలో పార్టీ మారేందుకు 16 మంది ఆప్ అభ్యర్థులకు భాజపా లంచాలు ఇవ్వజూపిందంటూ కేజీవ్రాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు సంబం ధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరిం ది. ఫోన్ కాల్ అందుకున్న ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించాలని తెలిపింది. దీంతోపాటు దిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన వివరాలు 2లో

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

- దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు
- పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు
- తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి7:** నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. వివరాలు 2లో

# ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో రెండో స్థానంలో భారత్

- బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి: కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** ప్రపంచంలోనే బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. బొగ్గు నిల్వల్లో ప్రపంచంలోనే 5వ స్థానంలో భారత్ ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బొగ్గు వినియోగదారుగా భారతదేశం నిలిచిందని అన్నారు. కేంద్ర బొగ్గు శాఖ పురోగతిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు కీలక అంశాలను వివరించారు. 2047 వికసిత భారతఖ లక్ష్యాల్లో బొగ్గు రంగం చాలా కీలక పాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉండగా, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గని గెవరా మన దేశంలోనే ఉందని స్పష్టం చేశారు. కోలిండియా బొగ్గు మంత్రిత్వ శాఖ చాలా కీలకమైన విభాగమని తెలిపారు. ఈ ఏడాది కోలిండియా స్వర్ణజయంతి ఉత్సవాలు జరుపుకుంటోందని తెలిపారు. కోలిండియా ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని అన్నారు. పవర్, స్టీల్, సిమెంట్, అల్యూమినియం, ఫెర్టిలైజర్, వివరాలు 2లో



# డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు అవకాశాలు

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి7:** తెలంగాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు పలు సంస్థలు ముందు కొచ్చాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 500 ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సెంటిలియాన్, హెచ్‌పీ రోబోటిక్స్ సంస్థల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపన, పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి నమ్మకం కలిగించే విధంగా పారిశ్రామిక విధానాలు రూపొందిస్తు న్నామన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకూ పరిశ్రమలు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఓటర్లలో జాబితాలో అవకతవకలు

- ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం వివరాలు 2లో


# మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

- ఏర్పాటు పూర్తి చేస్తున్న అధికారులు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 7:** మహాశివరాత్రికి శ్రీశైలం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. 19 నుంచి మార్చి1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, వివరాలు 2లో

# పోలీసు విచారణకు హాజరైన వర్మ



**తొలి అక్షరం/అమరావతి,ఫిబ్రవరి 7:** వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసు విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో వర్మపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో టీడీపీ మండల కార్యదర్శి రామలింగం వర్మపై ఒంగోలు జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు గత ఏడాది నవంబర్ 10న వర్మపై కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు హాజరుకావాలని ఆర్జీవీకి పలుమార్లు నోటీసులు పంపారు. అయితే, తనపై నమోదైన కేసు కొట్టేయాలని వర్మ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇటీవల ఫిబ్రవరి 4న విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే, ఈనెల 7న విచారణకు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని ఆర్జీవీ కోరారు. వివరాలు 2లో



# మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులకు ధరఖాస్తులకు అవకాశం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 7:** రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు(ఆహార భద్రత కార్డులు) కావాల్సిన వారు మీ సేవా కేంద్రాలలో ధరఖాస్తులు చేసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఇప్పటికే రేషన్ కార్డులు కలిగి ఉన్న వారు తమ రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, అక్షర దోషాలు వంటి వాటిని సరిచేసుకునే సదుపాయాన్ని కూడా పొందవచ్చని పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ తెలిపారు. కొత్త రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులైన పేదలు ఎప్పుడైనా మీ సేవా కేంద్రాల ద్వారా తమవద్ద ఉన్న పత్రాలతో ధరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరచేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. ఏసీబీ విచారణకు ఆదేశించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం.. ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజ్రీవాల్ నివాసానికి వెళ్లింది. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆప్ నేతలు.. ఏసీబీ అధికారులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎటువంటి లీగల్ నోటీసులు లేకుండా అధికారులు వచ్చారని, గంటన్నర తర్వాత నోటీసులు అందించారని ఆప్ లీగల్ సెల్ అధ్యక్షుడు సంజీవ్ నాసియార్ పేర్కొన్నారు. భాజపాతో కలిసి ఎల్జీ ఈ డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, కేజ్రీవాల్ ఆరోపణలు సరైనవేనని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 16మంది కంటే ఎక్కువ మందిని ఆప్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

## లగచర్లలో మళ్లీ ఉద్రిక్తత

**తొలి అక్షరం/దుద్యాల,ఫిబ్రవరి7:** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు అధికారుల భూసర్వే నిర్వహించారు. లగచర్లలో 200 మంది పోలీసులతో బందోబస్తుతో భూసర్వే చేపట్టారు. భూసర్వే చేయొద్దని రోటీబాండ తండాలో గ్రామస్థులు, స్థానికులు నిరసన తెలిపారు. నవంబర్ 11న లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణపై రైతుల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు వెళ్లిన వికారాబాద్ కలెక్టర్ పై అక్కడి రైతులు, ప్రజలు దాడి చేసిన విషయం తెలిసిందే. లగచర్లతో పాటు హకీంపేట, పోలేపల్లిలో ఫార్మా విలేజీల కోసం 1,358 ఎకరాల భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. లగచర్లలో అధికారులపై జరిగిన దాడి కేసులో గ్రామస్థులను అరెస్టు చేసిన విషయం విధితమే.

## పిసిసి కార్యవర్గంపై అధిష్టానం కసరత్తు

### - నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లు ఉండే ఛాన్స్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** పీసీసీ కార్యవర్గ విస్తరణపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఈ సారి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించనున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకొని ఈ నియామకాలు పూర్తి చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు సమాచారం. పీసీసీ చీఫ్‌గా బీసీ వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్ కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ వర్గాలకు కేటాయించనున్నారు. ఆయా వర్గాలకు చెందిన నలుగురు నేతలను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమిస్తారని సమాచారం అందుతోంది. ఉపాధ్యక్షులపైనా చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీ కులగణన లెక్కలను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పీసీసీ కార్యవర్గంలో బీసీలకు 50 నుంచి 60 శాతం పదవులు కేటాయించనున్నట్టు ప్రకటించారు. దీంతో సారి బీసీలకు పీసీసీలో ఎక్కువగా పదవులు వచ్చే అవకాశం ఉందని సమాచారం. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులకు పలువురు రేసులో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం కోటాలో మాదిగ కులానికి అద్లూరి లక్ష్మణ్‌కు ఈ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా ఓసీ కోటాలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. మైనార్టీ వర్గం నుంచి భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలో ఉన్నాయని సమాచారం. ఎస్టీలకు సంబంధించిన వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు ఈసారి లంబాడా కమ్యూనిటీకి కేటాయించే చాన్స్ ఉంది. బెల్లయ్య నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

## కొత్త ఐటి బిల్లుకు క్యాబినెట్ ఆమోదం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 7:** కేంద్ర మంత్రివర్గం ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను (ఐటి) చట్టం స్థానంలో కొత్త ఐటి బిల్లును ఆమోదించిందని అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి. ప్రత్యక్ష పన్ను అవగాహనను కొత్త బిల్లు సులభతరం చేస్తుంది. కొత్త పన్ను భారాన్ని దేనినీ ఇది మోపదు. దీనిలో నిబంధనలు, వివరణలు, లేదా సుదీర్ఘ వాక్యాలు ఉండవు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం కొత్త ఐటి బిల్లును ఆమోదించిందని ఆ వర్గాలు తెలియజేశాయి.కొత్త ఐటి బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నట్లు, దీనిని ఆర్థిక శాఖ పార్లమెంటరీ స్థాయీసంఘానికిపంపనున్నట్లుఆ వర్గాలు తెలిపాయి.

## పోలీసు విచారణకు హాజరైన వర్మ

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు రావాలని అధికారులు పలుమార్లు నోటీసు ఇచ్చినా పోలీసుల విచారణకు డుమ్మా కొడుతూ వచ్చిన ఆర్జీవీ నేడు పోలీసుల విచారణకు హాజరయ్యారు. న్యాయవాది సమక్షంలో అధికారులు ఆయనను విచారిస్తున్నారు.

## మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్టానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారని సీఎం వివరించారు.

## ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో రెండో స్థానంలో భారత్

(మొదటి పేజీ తరువాయి)

భారీ పరిశ్రమలు వంటి రంగాల్లో బొగ్గు కీలకమైన అంశమని తెలిపారు.**బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి...** భారతదేశంలో బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రానున్న దశాబ్దాల్లోనూ బొగ్గు ఒక కీలకమైన ఇంధనంగా ప్రత్యేక తను సంతరించుకుంటుందని వివరిం చారు. విద్యుత్ ఉత్పత్తి చేసే బొగ్గును నల్ల బంగారమని, కుకింగ్ కోల్‌ను బ్లాక్ డైమండ్ అని పిలుస్తారని తెలిపారు. దేశంలో వివిధ రంగాలకు బొగ్గు అత్యంత అవసరమైన ఇంధనమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో 2014లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ రంగాల్లో సంస్కరణలు వచ్చాయని తెలిపారు. బొగ్గు రంగంలోనూ మౌలికమార్పులు, విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు తెలిపారు.కోల్ బ్లాక్స్ వేలం విషయంలో పారదర్శకంగా వ్యవహరించామని అన్నారు. ఇప్పటివరకు 10 విడతల పాటు పారదర్శక వేలం పూర్తయి 184 బ్లాక్స్ వేల నిర్వహించినట్లు పేర్కొన్నారు. కమర్షియల్ కోల్ మైనింగ్, కోల్ గ్యాసిఫికేషన్, టెక్నాలజీ వంటి వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. భారత బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవసరం మేరకు నిర్ణయాలు తీసుకుని పారదర్శకంగా వాటిని అమలు చేయడం వల్లే ఉత్పత్తి పెరిగిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2023-.24లో 998 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని చెబుతూ 2014లో ఇది కేవలం 609 కోట్ల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగిందని గుర్తు చేశారు. బొగ్గు రంగంలో ప్రైవేట్ రంగం భాగస్వామ్యం పెరిగిన తర్వాత మరింత పోటీ పెరిగిందని స్పష్టం చేశారు.

## నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ దూకుడుపెంచిన హైడ్రా



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి7:** శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్‌లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహ నాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లె యినర్‌నూ పట్టుకున్నారు. అలాగే కూకట్‌పల్లి నిజాంపేట మెయిన్ రోడ్డులో.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్ర మించి కట్టిన నిర్మాణాలను జేసీబీలతో హైడ్రా అధికారులు కూల్చివేశారు. నిజాంపేట హోలిస్టిక్ ఆస్పత్రి వెనక భాగంలో ఆర్మీ ఉద్యోగికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం చుట్టుపక్కల వాళ్లు పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టారు. ప్రహరీగోడలు కట్టేశారు. కొన్నేళ్లుగా ఈ విషయంపై ఆర్మీ ఉద్యోగి పోరాటం చేస్తున్నా ఎలాంటి ఫలితం లేదు. ఈ క్రమంలో ఆర్మీ ఉద్యోగి ఆధారాలతో సహా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేపట్టిన అధికారులు.. ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని నిర్ధారించి.. గురువారం జేసీబీలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఆర్మీ ఉద్యోగికి స్థలాన్ని అప్పగించారు.

## ప్రధాని మోడీతో అక్కినేని ఫ్యామిలీ..

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** ప్రధాని నరేంద్ర మోడీని అక్కినేని ఫ్యామిలీ మర్యాదపూర్వకంగా కలిసింది. శుక్రవారం పార్లమెంట్‌లో కింగ్ నాగార్జున దంపతులు, నాగ చైతన్య దంపతులతోపాటు అక్కినేని కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రధానిని కలిశారు.ఈ సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు జీవిత చరిత్రను ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుతం మోడీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా, ఇటీవల 'మన్ కీ బాత్' కార్యక్రమంలో లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోదీ ప్రస్తావించిన సంగతి తెలిసిందే.



## ప్రధాని మోడీ.. ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి7:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు అయ్యింది. ఈ నెల 10 నుంచి 12 వరకు ప్రధాని మోదీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తారని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి మోడీ అధ్యక్షత వహించనున్నట్లు చెప్పారు.కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించనున్నారని..అనంతరం, అక్కడి నుంచి అమెరికా పర్యటనకు ప్రధాని వెళ్లనున్నట్లు తెలిపారు, ఈ నెల 12, 13 తేదీల్లో అమెరికా పర్యటిస్తారని.. అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ భేటీ కానున్నారని వెల్లడించారు. రెండవ సారి అమెరికా ప్రెసిడెంట్ గా ఇటీవలవ బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. అమెరికా పర్యటనకు ప్రధాని మోడీని ఆహ్వానించిన సంగతి తెలిసిందే.

## ఓటర్లలో జాబితాలో అవకతవకలు

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోద య్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కవు సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

## మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హోటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం ఉంటుంది.

## బీరన్న దేవాలయం భూమి పూజా కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి..



**తొలి అక్షరం/గీసుకొండ:** గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలి చర్ల గ్రామంలో నిర్వహించిన బీరన్న దేవాలయం భూమి పూజలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. బీరన్న స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను పరామర్శించిన చల్లా చల్ల ధర్మారెడ్డి..




**తొలి అక్షరం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగినంది .శుక్రవారం రోజున వారి స్వగ్రామమైన జాఫర్ గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరూరి రమేష్ ని పరామర్శించి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు,మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,నాయకులు జక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం... 60వేల ఆస్తినష్టం



**తొలి అక్షరం/హుజూర్ నగర్:** హుజూర్ నగర్ పట్టణం లో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సుందరయ్య నగర్ కాలనీ కూ చెందిన పర్వత వీరాస్వామి పశువుల కోసం గడ్డిని నిల్వచేశాడు. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పంటించడంతో మంటలు అంటుకున్నాయి ఈ విషయాన్ని హుజూర్ నగర్ అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. దాదాపు రూ. 60వేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు వీరస్వామి వాపోయాడు. తనకు గిట్టని వ్యక్తులు మంటలు అంటించారని అనుమానం వ్యక్తంచేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపాడు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి..

**తొలి అక్షరం/పరకాల:** పరకాల నియోజకవర్గం సంగెం మండలం తీగరాజు పల్లి గ్రామంలో బాలవికాస వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బాలవికాస వారి సేవలు అభినందనీయమని, పరకాల నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. బాల వికాస కేంద్రంతో తనకు గత కొద్ది సంవత్సరాలుగా అనుబంధం ఉందని, వారు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు, మహిళలను చైతన్యమంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందుంటుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి సంస్థ నిర్వాహకులను కృషి చేయడం అభినందనీయమన్నారు. బాలావికాస కేంద్రం ద్వారా రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలందించాలని తెలిపారు.



# ప్రకృతి కోసం జీవించాలి... ప్రకృతిని సంరక్షించుకోవాలి

- ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర
- పర్యావరణ పరిరక్షణ దైవ సంరక్షణతో సమానం
- ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ ఇప్పనపల్లి హరి
- రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం మీద విద్యార్థి లోకం గళం విప్పాలి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఫిబ్రవరి7:** ప్రతి ఒక్కరం మన దైనందిన జీవితంలో ప్రకృతి కోసం జీవించాలి ప్రకృతిని సంరక్షించుకోవాలని ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర,గ్లోబల్ చైర్మన్ డాక్టర్ ఇప్పనపల్లి హరి పిలుపునిచ్చారు.భారతరత్న మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తనయుడు వి.ప్రభాకర్,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ రావు పర్యావరణ ఉద్యమానికి సంపూర్ణమైన మద్దతు ప్రకటించారనీ ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర తెలిపారు.ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర,ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి,ప్రపంచ పర్యావరణ సంస్థ ఉపాధ్యక్షులు కార్యక్రమ నిర్వహకులు మిట్టపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో హెచ్ఎండ్ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశుముఖ్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేపించి వారితో మొక్కలు నాటించారు.ఈ సందర్భంగా జరిగిన సదస్సుల అమెరికా నుంచి వచ్చిన ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి మాట్లాడుతూ....భారత మాజీ రాష్ట్రపతి ప్రముఖ పర్యావరణ తత్వవేత్త భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను విద్యార్థుల్లోకానికి చాటి చెప్పాలన్నారు.ప్రపంచానికి చాటి చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తూ ఉందన్నారు.ప్రపంచ పర్యావరణ సంస్థ స్కూల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు మాట్లాడుతూ....దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం మీద విద్యార్థి లోకం గళం విప్పాలి సూచించారు.భవిష్యత్తు తరాలకి మంచి ఆహారాన్ని మంచి ఆరోగ్యాన్ని విద్యను అందించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే సాధ్యమవుతుందన్నారు. గత 12 సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఏ కార్యక్రమం నిర్వహించిన నేను పాల్గొంటూ యువతకు విద్యార్థులకు నిజమైన దేశభక్తి దైవభక్తి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలోనే ఉందని పిలుపునివ్వడం జరిగిందన్నారు.అనంతరం హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సంస్థ ప్రతినిధులు హరీష్ మాట్లాడుతూ....తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలల్లో వివిధ కళాశాలలో వివిధ గ్రామాలలో సిఎస్ఆర్ నిధులతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు.కానీ వాటి అన్నిటికీ భిన్నంగా ప్రపంచ పర్యావరణ సంస్థ కేవలం ఒక్కరోజు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం తెలిపారు.ప్రతిరోజు ప్రతి విద్యార్థికి పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం చాలా గొప్ప కార్యక్రమంగా తమ సంస్థ భావిస్తుందనీ అన్నారు.తమ సంస్థ ఉద్యోగులు, డైరెక్టర్లు తప్పకుండా ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలకు తమ వంతు తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందని తెలిపారు.ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని ముందు ముందు మరింత పెద్ద ఎత్తున పర్యావరణ పరిరక్షణ కోసం యువత విద్యార్థులు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర మాట్లాడుతూ....రోజుకు సగటున దేశంలో ఆరు నుంచి 20వేల మంది వివిధ రకాల కాలుష్యం వాయు కాలుష్యం,జల కాలుష్యం,భూమి కాలుష్యం,ధ్వని కాలుష్యం మూలంగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు తెలుపుతున్నాయి అని అన్నారు.ముఖ్యంగా భారతదేశం లాంటి మన అత్యధిక జనాభా ఉన్న దేశంలో ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం మూలంగా అనేక రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అని అన్నారు.నేడు ప్రతి ఇంటిలో ప్రతి వీధిలో ఎవరో ఒకరు ఏదో ఒక సందర్భంలో హాస్పటల్లో చేరి మందులతో జీవితాన్ని వెళ్ళగాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు.దీని నుంచి మనందరం బయటపడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందనీ అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు రేపటి భవిష్యత్తు తరాలు గాలిని కొనుక్కునే దయనీయమైన దుస్థితి నుంచి తెలుసుకొని మొక్కలు నాటి అన్ని రకాల కాలుష్యాలను ఓజోన్ లేయర్ పొరను సంరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా దయానంద రావు మాట్లాడుతూ...పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఉన్న ఆనందం ఉన్న తృప్తి ప్రపంచంలో మరి ఎక్కడ దొరకదు అన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి మాట్లాడుతూ....ప్రపంచ పర్యావరణ సంస్థ ఈచ్ వన్ టీచ్ వన్ ప్లాంట్ వన్ కార్యక్రమాన్ని 12 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందన్నారు.నేడు ఢిల్లీ మహానగరం ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరితమైన నగరంగా ఉండడం భారత పౌరులమైన మనందరికీ ఎంతో బాధాకరమైనది అని అన్నారు.ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మనకు తెలిసి తెలియక అనేక రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను వివిధ రకాల ఆహార పదార్థాల ద్వారా తీసుకోవడం మూలంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు మనందరికీ వస్తున్నాయనీ అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలలో గర్భిణీ మహిళలలో అనేక మానసిక శారీరక వైకల్యాలు మనం చూస్తున్నాం అన్నారు.దేశంలో రోజురోజుకీ ఆరోగ్య సమస్యలు విపరీతంగా పెరిగిపోతుందనీ వీటన్నిటికీ మూల కారణం మనమందరం ప్రకృతికి దూరంగా వికృతికి దగ్గరగా జీవించడం మూలంగా అవుతుందినీ తెలిపారు.భవిష్యత్తు తలుచుకుంటేనే భయం వేస్తుందనీ అందుకోసం భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ బడులను గుడులను పర్యావరణ పరిరక్షణ సంరక్షణ కేంద్రాలుగా భావిస్తుందన్నారు.ప్రపంచ పర్యావరణ సంస్థ కోశాధికారి భారత ప్రభుత్వం ఆహార పంపిణీ సలహా మండలి సభ్యులు రిజ్వాన్ అహ్మద్ మాట్లాడుతూ..... ఇప్పటికి అనేక రకాల కార్పొరేట్ హాస్పిటల్స్ విచ్చలవిడిగా మందుల మాఫియా దేశంలో పెరిగిపోతుందనీ అన్నారు.అన్ని దేశాలు అన్ని ప్రాంతాలు ప్రజలందరూ కలిసికట్టుగా ఈ కాలుష్య భూతం నుంచి ఎవరికి వారు స్వచ్ఛందంగా కాపాడుకుంటూ ప్రకృతిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్,ఉపాధ్యక్షుడు ఆర్.వినోద్ రెడ్డి, రామకృష్ణ,శంకర్,మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల హెచ్ఎం నాగభూషణం చారి,పాఠశాల కళాశాల లెక్చరర్లు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణాన్ని పరిరక్షిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారి హృదయం మీద చేయి వేసి పవిత్ర హృదయంతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈరోజు నుంచి ప్రతిరోజు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతుల ప్రధాన మహోత్సవం నిర్వహించారు.విజేతలకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డుతో సర్టిఫికెట్ తో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద మొత్తంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ స్లొగన్స్ ఇవ్వడం జరిగింది.

# ‘ఉపాధి’కి తీవ్ర నిధుల కొరత



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తీవ్రమైన నిధుల కొరత వెంటాడుతున్నది. 2024- 25 బడ్జెట్లో కేటాయించిన నిధులను విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఒక వైపు గ్రామీణ ఉపాధి హామీ పనులకు నిధులు పెంచాలని డిమాండు ఉన్నప్పటికీ అదనంగా నిధులు కేటాయించకపోగా.. గత బడ్జెట్లో పెట్టిన నిధులను కూడా విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి ఎలాంటి అదనపు కేటాయింపులు జరగలేదు. ఫలితంగా కార్మికులకు వేతనాల చెల్లింపులు అసాధారణ జాప్యం జరుగుతున్నది.విశ్వసనీయ సమాచారం ప్రకారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ పథకం కింద వేతనాల కోసం రూ. 4315 కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందుకోసం నిధుల బదిలీ ఆదేశాలు (ఎఫ్‌టిఒ) జారీ చేశారు. ఉపాధి హామీ చట్టంలోని సెక్షన్ 3(3) ప్రకారం దినసరి వేతనాలను వారానికి ఒకసారి చొప్పున అందజేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆలస్యమైనా పని పూర్తయిన తర్వాత పక్షం రోజులు దాటకూడదు. ఉపాధి పథకానికి మెటీరియల్ రూపంలో కేంద్రం తన వాటాగా రూ. 5715 కోట్ల బకాయి పడింది. ఉపాధి పనులకోసం ఉపయోగించే సామగ్రి కొనుగోలుకు అయ్యే వ్యయంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించాల్సి ఉంటుంది. కేంద్రం తన వాటాను విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యం కారణంగా భవిష్యత్ ప్రాజెక్టులపై ప్రభావం పడుతుంది.మెటీరియల్ ఖర్చును చెల్లించడంలో జరుగుతున్న నిరంతర జాప్యం ఫలితంగా ముడిసరుకును సరఫరా చేసే స్థానిక సరఫరాదారులు విముకుత చూపుతున్నారు. 2024 సంవత్సరం బడ్జెట్లో ఉపాధి పథకానికి ప్రభుత్వం రూ. 86 వేల కోట్లు కేటాయించింది. అదనంగా నిధులు కేటాయించాలని గ్రామీణాభివృద్ధి శాఖ నుండి పలు విజ్ఞాపనలు వచ్చినప్పటికీ ఆర్థిక శాఖ పట్టించుకోలేదు. పథకానికి తక్కువ నిధులు కేటాయించడం పై విమర్శలు చెలరేగడంతో ప్రభుత్వం స్పందిస్తూ ఇది డిమాండ్‌ను బట్టి నడిచే పథకమని అవసరమైనప్పుడు అదనపు కేటాయింపులు జరుపుతామని తెలిపింది. ఉదాహరణకు 2020- 21 ఆర్థిక సంవత్సరంలో.. అంటే కోవిడ్ సమయంలో కార్మికులు పెద్ద సంఖ్యలో నగరాల నుండి స్వస్థలాల బాటపట్టారు.ఆ సమయంలో ప్రభుత్వం పథకానికి కేటాయింపును రూ. 61,500 కోట్ల నుండి రూ.1,11,500 కోట్లకు పెంచింది. ఆ తర్వాత తగ్గిస్తూ వస్తుంది. బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉండటంతో కృత్రిమంగా డిమాండు తగ్గుతుందని పథకాన్ని నిశితంగా పరిశీలిస్తున్న నిపుణులు, హక్కుల కార్యకర్తలు, ప్రజా సంఘాలు పూర్తిస్థాయి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంచడం లేదు. వేతనాలు పెంచాలని కోరుతూ విజ్ఞప్తులు, ఆందోళనలు చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వంలో వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మె చేసిన 7,500 మంది ఫీల్ అసిస్టెంట్‌లను ఉద్యోగాల నుంచి తొలగించింది. తిరిగి రెండున్నర సంవత్సరాల తర్వాత 2023 ఎన్నికల ముందు తిరిగి వారిని పనిలోనికి తీసుకున్నారు. కానీ వేతనాలు పెంచలేదు.రాష్ట్రంలో ఉపాధి హామీ స్కీంలో రాష్ట్ర వ్యాప్తంగా 12,500 మంది టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్ మొదలగువారు పని చేయుచున్నారు. వీరికి నవంబర్ నెల నుంచి జీతాలు రావడం లేదు. ఈ స్కీమ్‌లో గత 18 సంవత్సరాల నుంచి పని చేస్తున్నప్పటికీ కనీస వేతన విధానం, పే స్కేలు లేదు. వీరిలో చాలామంది రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది చనిపోయారు. అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నప్పటికీ మాకు గుర్తింపు లేదని, నెలకు జీతాలు రాక, అప్పులతో ఆత్మహత్యలు కూడా చేసుకున్న వారు ఉన్నారని సిబ్బంది ఆందోళన వెలిబుచ్చుతున్నారు. మొదటిసారిగా 2016 వేతనాలు పెంచినారని ప్రస్తుతం ఫీల్ అసిస్టెంట్స్‌కు రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని.. అది గత మూడు నెలలుగా వేతనాలు అందలేదని తెలుపుతున్నారు.మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ ఉద్యోగులు 606 మండలాల్లోని ఎంపిడిఒలకు వినతి పత్రాలు సమర్పించారు. పెండింగ్ వేతనాలతో పాటు వేతన సవరణ, పే స్కేల్స్ ఇవ్వాలని కోరుతూ ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం ఐకాస ప్రకటించింది. ఉపాధి హామీ పనులలో మెటీరియల్ కాంపోనెంటుకు 40 శాతం, లేబర్ కాంపోనెంట్‌కు 60 శాతం కేటాయిస్తూ, మెటీరియల్ కాంపోనెంటులో 5 శాతం ఉద్యోగుల వేతనాలకు కేటాయిస్తున్నారు. 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సింది, కేంద్రం నుంచి వచ్చే నిధులు సకాలంలో విడుదల కాకపోవటంతో పనులు పూర్తిగా కాకపోవడం.. అందులో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు సకాలంలో ఇవ్వలేకపోతున్నామని గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రకటిస్తుంది.

**– ఉజ్జిని రత్నాకర్ రావు, 94909 52646**

# ప్రభుత్వ డిగ్రీకళాశాల(అటానమస్) రాష్ట్ర స్థాయి శిక్షణ పొందిన విద్యార్థులకు సన్మానం



**తొలి అక్షరం/ఫిబ్రవరి7 (నర్సంపేట):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటకు చెందిన విద్యార్థులు ఎల్ గౌతం,బి.అనసూయ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యవేక్షణలో ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన "ఇంపార్టింగ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ అండర్ గ్రాడ్యుయేట్ ట్రైబల్ స్టూడెంట్స్ ఫర్ తెలంగాణ" శిక్షణ కార్యక్రమంలో భాగంగా హాజరై విజయవంతంగా ఒక నెల రోజుల రెసిడెన్షియల్ కోర్సు ముగించుకుని వచ్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అభినందించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంగ్లీషు విశ్వభాషగా మారిందని ఆంగ్ల భాష నైపుణ్యాలు సంపాదించడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందుతారని, ఇలాంటి అవకాశాలు చాలా అరుదుగా వస్తుంటాయని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు అంచెలంచెలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలలోని డిగ్రీ కళాశాలల గిరిజన విద్యార్థులకు తొలిసారిగా నిర్వహించిన ఇంగ్లీష్ భాష నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి వరంగల్ జిల్లా నుంచి మన కళాశాల విద్యార్థులు ఎంపికై విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చినందుకు టి ఎస్ కే సి కోఆర్డినేటర్ ఇంగ్లీష్ విభాగం అధిపతి ఎంఎంకె రహిముద్దీన్ హర్షాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్ కమలాకర్ పాల్గొన్నారు.విద్యార్థులను అధ్యాపకులు తోటి విద్యార్థులు అభినందించారు.

# చిన్న ముప్పారం గౌడ సంఘం అధ్యక్షుడిగా "సుమన్ గౌడ్"

- సంఘం అభివృద్ధికి కృషి..
- నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సుమన్ గౌడ్..



**తొలిఅక్షరం/నెల్లికుదురు,ఫిబ్రవరి 7:** నెల్లికుదురు,ఇనుగుర్తి ఉమ్మడి మండలం చిన్న ముప్పారం గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షులుగా కారుపోతుల సుమన్ గౌడ్ ను ఎన్నుకొన్నారు.శుక్రవారం గౌడ సంఘం కులస్తులు గ్రామంలో సమావేశమై సంఘం ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా కారుపోతుల సుమన్, ఉపాధ్యక్షుడిగా గుండ్ల రామచంద్రు, ప్రధాన కార్యదర్శిగా కదిరి అశోక్, కార్యవర్గ సభ్యులుగా గాడి పెల్లి బుచ్చయ్య, కారుపోతులవిటల్ ,కారుపోతుల రాకేష్, సుదగాని వెంకట రాములు, రథం ముత్తయ్య, చిర్ర మల్లికార్జున్ సుదగాని రాజు, కొండ సంపత్,లను ఎన్నుకొనగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సుమన్ గౌడ్ మాట్లాడుతూ, సంఘం అభివృ ద్ధికి,ప్రభుత్వ పరంగా గీతకార్మికులకు రావలసిన సంక్షేమ పథకా లు,గీతకార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని, ఎన్నికకు సహకరించి ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.





# కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణా చర్చకు హాజరైన బయ్యారం మండల ప్రజలు



**తొలి అక్షరం/బయ్యారం ఫిబ్రవరి 7:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఈరోజు జరిగిన బయ్యారం పెద్ద చెరువు దగ్గర కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణం గురించి ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం వివిధ గ్రామాల ఆయకట్టు గ్రామ పెద్దలు అధ్యక్షతన ఏర్పాటైన వివిధ గ్రామాల ఆయకట్టు రైతులతో సమావేశం ఏర్పాటు ఏర్పాటు చేయననేది . ఈ సమావేశము ఉద్దేశం ఏమనగా కట్ట మైసమ్మ గుడి నిర్మాణం కోసం బయ్యారం మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఆదివారం 9.2.2025 న జరిగే సమావేశానికి హాజరై తమ విలువైన సలహాలు సూచనలు మరియు ఆలయ నిర్మాణ కమిటీ నీ ప్రకటించి తదుపరి కార్యాచరణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదివారం మండల ప్రజలందరూ బయ్యారం చెరువు కట్ట వద్దకు రాగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బయ్యారం మండలం ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఫిబ్రవరి07:** మండలంలోని ఎర్రచక్రు తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జాటోత్ శీను-నీలా కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆయూబ్ పాషా,మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్,మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్,కొమ్ములమంచ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,నర్సింహులపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,రూప్లతండా నాయకుడు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# వెంకటేశ్వర స్వామి ఆలయం త్వరితగతిన పూర్తి కావాలి

- డా.గోగుల రాణా ప్రతాపరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి



**తొలిఅక్షరం/ఫిబ్రవరి 7(నర్సంపేట):** నర్సంపేట లోని స్థానిక వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ద్వాజారోహన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఎలాంటి ఆటంకాలు లేకుండా గుడి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని స్వామివారిని కోరుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధరపు అశోక్,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి, బోద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,దుంకదువ్వ రంజిత్,మురహరి విజయ్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కొంపెల్లి రాజేందర్,కాసుల నాగేంద్రబాబు, పొనుగోటి రవీంద్ర చారి,ఠాకూర్ విజయ్ సింగ్, నర్సంపేట ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్,కాసుల నాగేంద్రబాబు యువ మోర్చా జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు పల్లకొండ శ్రీనివాస్, కార్తీక్, బన్నీ,అశోక్,ఆకుల హైమంత్, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తొలి అక్షరం/ఫిబ్రవరి 7 (నర్సంపేట):** నల్లబెల్లి మండలం కొండాయిల్ పల్లె గ్రామానికి చెందినఎద్దు కళ్యాణి- హరిమోహన్ దంపతుల కుమారులు ఎద్దు సాయికిరణ్ రిత్విక్ ల పంచె కట్టించుట ఫంక్షన్ కి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో...భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామ్ చందర్ రెడ్డి .నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఖానాపూర్ మండలాధ్యక్షులు రాధారపు అశోక్, బీజేపీ మండల నాయకులు గుర్రపు నరేష్,గుగులోత్ తిరుపతి,సుధాగాని ప్రమోద్,బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్,యువ మోర్చా జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు,నర్సంపేట ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, పల్లకొండ శ్రీనివాస్, కార్తీక్,బన్నీ,అశోక్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పీసీసీ సభ్యుని జన్మదిన వేడుకలు

- నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 7:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నెక్కొండ మండలం తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్, గంగపురి చంద్రమౌళి సింగిల్ విండో మాజీ డైరెక్టర్ చిన్న కొర్పోల్, కొయ్యడ రాజ్ కుమార్, అన్నబోయిన రాజ్ కుమార్, చింతల వేణుగోపాల్, ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ చిన్న కొర్పోల్, మండల అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగంప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,గుంటూరుపల్లి ప్రభాకర్ రావు, ఈదునూరి సాయి కృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, రావుల మహిపాల్ రెడ్డి, మొహమ్మద్ షబ్బీర్,తాటిపత్రి నాగేంద్రమ్మ, గై లక్ష్మణ్, చల్ల పాపి రెడ్డి, మెర్గు విజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు రాము, శిరీష,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, రామారపు రాము, బక్కి నరేష్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, పోలిశెట్టి భాను ప్రకాష్, ఏదునూరు దిలీప్, చినూరి కార్తీక్, కొంగర దినేష్,బుర్గు నరేష్, పిఎసిఎస్ సీఈవో మోడెం సురేష్, నవత ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఉల్లేరావు ప్రభాకర్, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

- హాజరైన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్



**తొలి అక్షరం/మహబూబాబాద్ ఫిబ్రవరి 7:** హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన టీ జె యు 2025డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లిపద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. అనంతరం సన్మానంలో భాగంగా వారిని శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల గోవర్ధన్ సహాయ కార్యదర్శి మట్ల కిషోర్ గండు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొట్టెం ప్రవీణ్- దివ్య వివాహ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్శిక రాజు



**తొలి అక్షరం/బయ్యారం, ఫిబ్రవరి 7:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచినపల్లి గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన కోట్టెం పాపారావు సుజాత- దంపతుల కుమారుడు ప్రవీణ్ దివ్య- వివాహ వేడుకల్లో నూతన వధూవరులను అక్షంతులతో వారిని ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్శిక రాజు ఏప, గౌరయ్య సురబాక,కోటయ్య వాసం యాకోబు చింత బాబు వాసం సత్యనారాయణ అల్లెం సాంబశివరావు అల్లెంకృష్ణ అల్లెం అనూక్ బచ్చల కృష్ణ చాపల వెంకన్న యాలం సారయ్య కొట్టెం నారాయణ ఎల్లంకి రమేష్ పంజాల రాజేష్ ఏప నాగరాజ్ ఇరప కమలాకర్ అల్లెం రవిబాబు ఏప రాంబాబు కొట్టెం సతీష్ వజ్జా రాజేష్ ఇరప నాగన్న అల్లెం మహేష్ అల్లెం రవీందర్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# భార్యను వరకట్న వేధింపులకు గురిచేసిన భర్త పై కేసు నమోదు

- కేసు నమోదు చేసిన మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్

**తొలి అక్షరం/మరిపెడ, ఫిబ్రవరి 7:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన వంగూరు నాగలక్ష్మి భర్త హరీష్ 25 సంవత్సరాల కులం మాదిగ ఔట్సోర్సింగ్ పంచాయతీ సెక్రెటరీ ఐదు సంవత్సరాల క్రితం కొడకండ్ల నర్సింగాపురం గ్రామం వరంగల్ కు చెందిన మట్టి హరీష్ సన్నాఫ్ యాదగిరి 31 సంవత్సరాలు, మాదిగ, ఆర్మీ క్లర్క్, పెద్దవాళ్ళ సమక్షంలో వివాహం జరిగినట్టు తెలిపారు వివాహ సమయంలో 15 లక్షల బంగారం తో పాటు ఆరు తులాలు పెట్టినారు తర్వాత అమ్మ నాన్న మాటలు ఆడబిడ్డ మాటలు విని అదనపు కట్నం గురించి వేధింపులకు గురి చేయగా కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక మండల పోలీస్ స్టేషన్ను ఆశ్రయించింది దాంతో విచారణ చేసి వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్టు మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్య నాయక్

**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 7:** మహబూబాద్ జిల్లా మరిపెడ గుండేపూడి గ్రామంలో వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వారి వెంట గుండెపుడి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ పులుసు రంజిత చిరంజీవి ఓడపట్ల సుధాకర్ కోట వెంకటరెడ్డి పాపిరెడ్డి ఉప్పిరెడ్డి మల్లారెడ్డి బోడపట్ల సతీష్ లింగాల బాబు తదితరులు పాల్గొన్నారు



## జీడికే ఓసిపి5ని సందర్శించిన సేఫ్టీ జిఎం

తొలి అక్షరం/గోదావరిఖని: ఫిబ్రవరి07: ఆర్.జి 1 ఏరియా జి.డి.కె ఓ.సీపి5 ఉపరితల గనిని శుక్రవారం సింగరేణి జిఎం సేఫ్టీ కార్పోరేట్ చింతల శ్రీనివాస్ ఆకస్మిక తనికి చేసి రక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీ.డి.కే 5 ఉపరితల గనికి సంబందించిన వ్యూ పాయింట్ వద్ద మ్యాప్ లను పరిశీలించారు. డంప్ యార్డును పరిశీలించి డంప్ ఎడ్జ్ బెర్మ్ లు టైర్ కన్నా ఎత్తుగా ఉండాలని సూచించారు. రక్షణ పట్ల చేపట్టవలసిన ప్రణాళికల గురించి తగు సూచనలు సలహాలు చేశారు. జీ.డి.కే 5 ఉపరితల గని కోల్ బెంచ్ లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. పని ప్రదేశాలలో తప్పని సరిగా రక్షణతో విధులు నిర్వహించాలని, ప్రతి ఒక్క ఉద్యోగి తప్పని సరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టి రామగుండం రీజియన్ కే.హెచ్.ఎన్.గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్ , షిఫ్ట్ ఇంచార్జిలు జి. రమేష్, ఎన్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లము, పటిక రవాణా వాహనం స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు...

తొలి అక్షరం/చింతలమానేపల్లి: కొమురం భీమ్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని లంబాడిహెట్టి గ్రామంలో నాటు సారాయి తయారీదారులకు బెల్లము, పటిక రవాణా చేస్తున్న వాహనాన్ని కాగజ్‌నగర్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. ఈ దాడిలో 630 కిలోల బెల్లము, 10 కిలోల పటిక, 20 లీటర్ల నాటు సారాయి, ఆపే ఆటో ట్రాలీ ను స్వాధీనం చేసుకున్నట్లు కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ వి.రవి తెలిపారు. ఈ కేసులో లంబాడిహెట్టి గ్రామానికి చెందిన అజ్మీర కరుణ, ఈస్గాం గ్రామానికి చెందిన సాయి రమేష్, బుడే వేణులపై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. దాడిలో ఎస్సైలు ఐ. సురేష్, పి. రాజేశ్వర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లిన ఎన్పిఆర్డి సభ్యులు

- కేంద్రం 300 నుండి 5 వేలకు పెన్షన్ పెంచాలి
- అర్హులైన దివ్యాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు అందజేయాలి
- కేంద్ర బడ్జెట్లో దివ్యాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలి




తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి07: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం 300 నుండి 500 వరకు దివ్యాంగులకు పెన్షన్ పెంపొందించాలని డిమాండ్ చేస్తూ ... వికలాంగుల హక్కుల జాతీయ వేదిక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆడి వయ్య ఆదేశానుసారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ రూ.300 నుండి 5000 లకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఎన్ పి ఆర్ డి కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10న వేలాది మంది వికలాంగులతో ఛలో ఢిల్లీ- వికలాంగుల మహాధర్నా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 1000 మంది వికలాంగులు హాజరు అవుతున్నారు.దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులున్నారు. డబ్ల్యుహెచ్ఎ లెక్కల ప్రకారం 16శాతం మంది వికలాంగులు ఉన్నారు. 2011నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది. నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగినవి. కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ స్కీమ్ వికలాంగులందరికి వర్తింపచేయాలి. రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలి. 2015 డిసెంబర్ 3న ఆర్భాటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భారత్ అభియాన్ పథకం అమలు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఫలితంగా 2024 సంవత్సరం పూర్తి అవుతున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయాం. కేంద్ర ప్రభుత్వం అసమర్థత వలన 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, 2007 ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం,నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి కీలక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. 2016 ఆర్పిడి చట్టానికి సవరణ చేయడానికి విడుదల చేసిన గెజిట్ను రద్దు చేయాలి. 2016 ఆర్పిడి చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్టుకు 10 ఏండ్ల నుండి చైర్మన్స్ నియమించడం లేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అందని ద్రాక్షగా మారుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటికరణ వలన వికలాంగులు రిజర్వేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుంది. న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని ఎన్పిఆర్డి డిమాండ్. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ వాటా 300 రూపాయలను 5000లకు పెంచాలి. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలి,ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికి వర్తింప చేయాలి,రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా చట్టాన్ని చేయాలి. ప్రతి ఏటా 15 శాతం పెన్షన్ పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలి,ఉపాధి హామీ పథకంలో వికలాంగులు చేయడానికి అనువుగా ఉన్న పనులను గుర్తించి పని కల్పించాలి. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని కల్పించాలి,ఆ వివాహంతో సంబంధం లేకుండా వికలాంగులకు అంత్యోదయ అన్న యోజన కార్డులు జారీ చేయాలి,అన్ని రకాల రైలులలో వికలాంగుల ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని పునరుద్దరించాలి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు రాయితీలను పొందేందుకు యుడిఐడి కార్డునే గుర్తింపుగా పరిగణించాలి,బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు కేటాయించాలి, వికలాంగుల విద్యా అభివృద్ధి కోసం తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక విద్యా పాలసి చేయాలి,సకలాంగుల క్రీడాకారులతో సమానంగా వికలాంగుల క్రీడాకారులను ప్రోత్సహించాలి. పారా క్రీడాలను అభివృద్ధి చేయాలి,కేంద్ర ప్రభుత్వ శాఖలాన్ని వికలాంగుల సంక్షేమనికి 5శాతం నిధులు కేటాయించి, ఖర్చు చేయాలి. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ కల్పిస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలి.2016 ఆర్పిడి చట్టంతో పాటు ఇతర వికలాంగుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. 2016 ఆర్పిడి చట్టం చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్టుకు చైర్మన్ లను వెంటనే నియమించాలని పలు రకాల డిమాండ్లతో ఈ నెల 10న ఢిల్లీలో జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద భారీ బహిరంగ సభ తో తమ డిమాండ్లను వ్యక్తపరుస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఘనంగా టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ షాద్ నగర్ డివిజన్ కమిటీ 15వ వార్షికోత్సవం







- తెలంగాణ మొత్తం మెకానిక్ లను ఒక తాటి మీదకు తేవడమే లక్ష్యంగా పనిచేయాలి
- పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం
- కార్మికులకు అండగా ఎల్లపుడూ ఏ అవసరం ఉన్నా తోడుగా ఉంటా: ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి
- రాష్ట్ర వ్యాప్తంగా సంఘాలకు అధిక ప్రాధాన్యత
- (ఆహ్ఆమ్ఆర్ )అధ్యక్షులు అశోక్ కుమార్

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి07: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ డివిజన్ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో షాద్ నగర్ మున్సిపల్ పరిదిలో గల ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా 15 వ వార్షికోత్సవం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్, కొత్తూర్, నందిగామ, కేశంపేట , చౌదరీ గూడెం, కొందుర్గ్ మండలాల మెకానిక్ లు, అదేవిధంగా మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ , రాజాపూర్ మండలాల పరిధిలోని మెకానిక్ లు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరైనారు. అంతే కాకుండా హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి మరియు రంగారెడ్డి (ఆహ్ఆమ్ఆర్ ) టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ రెండు సంవత్సరాల సందర్భంగా ఆ సంఘాల నాయకులు కోడా ఇక్కడే హాజరై ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు... ముందుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం జరిగిన సభకు డివిజన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ సభ కు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి , కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్,(ఆహ్ఆమ్ఆర్ ) అధ్యక్షులు అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ షాద్ నగర్ డివిజన్ లో టూ వీలర్ మెకానిక్స్ సంక్షేమమే ధ్యేయంగా 2010 వ సంవత్సరంలో టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకొని, నిర్విరామంగా 15 సంవత్సరాలుగా కార్మిక సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తూ నేడు 15 వ వార్షికోత్సవం నిర్వహించు కోవడం చాల సంతోషంగా ఉందని, ఉమ్మడి రాష్ట్రం లోనే మొదటి సంఘంగా, తెలంగాణాలో నిర్విరామంగా కొనసాగుతున్న సంఘంగా మనం ఉండడం గర్వకారణం అన్నారు. మన సంఘాన్ని ఆదర్శంగా రాష్ట్రంలో అనేక చోట్ల సంఘాలు ఏర్పాటు చేసుకున్నారని, 2023 లో హైదరాబాద్ , మేడ్చల్, మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలో ఉన్న సంఘాలను కలుపుకొని (ఆహ్ఆమ్ఆర్ ) గా కొనసాగుతూ, రానున్న కాలంలో రాష్ట్రం లో ఉన్న మెకానిక్ లను అందరినీ ఒక తాటిమీదకు తీసుక రావడానికి అందరం ఐక్యతతో కృషి చేసి రాష్ట్ర సంఘం ఏర్పాటులో భాగస్వామ్యం కావాలని, ఈ ఏర్పాటులో అన్నీ విధాలుగా సహకారం అందిస్తానని అన్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికులకు ఎలాంటి అవసరం ఉన్నా, ఇబ్బందులు ఉన్నా వెన్నంటి ఉంటానని ఏ అవసరం ఉన్నా మీకు తోడుగా ఉంటానన్నారు. కార్మిక సంక్షేమమే ద్యేయంగా స్వచ్ఛందంగా పనిచేస్తూ, సమాజంలో ఏ సమస్య ఉన్నా ఒకేఒక ప్రశ్నించే గొంతుక సామాజిక వేత్త పినపాక ప్రభాకర్ అన్నారు. ఈ రోజు టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ 15 వ వార్షికోత్సవం ఇంత ఘనంగా నిర్వహించుకోవడం సంతోషించదగ్గ అంశం అన్నారు... హైదరాబాద్, మేడ్చల్ , మల్కాజిగిరి, రంగారెడ్డి సంఘాల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఈ రోజు షాద్ నగర్ మెకానిక్స్ అసోసియేషన్ 15 వ వార్షికోత్సవం లో పాల్గొనటం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో (ఆహ్ఆమ్ఆర్ )రెండవ ఫార్మేషన్ డే కోడా ఇక్కడే జరుపుకోవడం , అందరితో సంతోషంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.. ప్రభాకర్ అన్న అన్నట్లు తప్పకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మెకానిక్ లను ఐక్య పరచి రాష్ట్ర సంఘాన్ని ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.. అనంతరం ముఖ్య అతిథులను శాల్వ, మెమెంటూ లతో సత్కరించారు.. ఈ సంఘంలో గత 15 సంవత్సరాలుగా అధ్యక్షులుగా సేవలందించిన మల్కాయగారి గోవర్ధన్ రెడ్డి, కుమార్, భాస్కర్, సుధాకర్ గౌడ్ లను పినపాక ప్రభాకర్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాదికారి రాజేష్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, కుమార్, అశోక్ రెడ్డి, శ్రీను, సత్యం, వహీద్,ఆహ్ ఆమ్ ఆర్ నాయకులు అశోక్ కుమార్ మరియు షాద్ నగర్ డివిజన్ మెకానిక్ లతో పాటు 32 సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాగుల పల్లి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన ఆమోదం పొందిన సందర్భంగా సంబరాలు

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం: షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





తొలి అక్షరం/ఫరూఖ్ నగర్,ఫిబ్రవరి07: రంగారెడ్డి జిల్లా,ఫరూఖ్ నగర్ మండలంలోని నాగుల పల్లి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ,బిసి కుల గణన అసెంబ్లీ లో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించిన సంబరాలలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అనంతరం షాద్ నగర్ నుండి ఈదులపల్లి వరకు బి.టి రోడ్డు వయా నాగులపల్లి - 4.00 కిలోమీటర్ (1.70 కోట్లు, నాగులపల్లి నుండి రాసమళ్ళ గూడ వరకు బీ.టీ రోడ్డు - 1.00 కిలోమీటర్స్ (60 లక్షలు) పనులకు, గ్రామంలో ఎస్సీ ఎస్ డి ఎఫ్ 7.0 లక్షల నిధులతో ఎస్సీ కాలనీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4 వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారింది అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు అని తెలిపారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసి ఫలితాలను కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే వాడుకున్నారని మండిపడ్డారు. లిమ్కా బుక్ రికార్డ్ కోసం నివేదికలు పంపిన గత పాలకులు ప్రజల్లో ఎందుకు పెట్టలేదని, చట్ట బద్ధత ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. బీసీ ల సంఖ్య తగ్గిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో కంటే ఓసీల సంఖ్య పెద్దగా మార్పు లేదన్నారు. బి ఆర్ ఎఎస్ హయాంలో 20% శాతం చూపించిన ఓసీ ల లెక్కలు 15% ఉంది అని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల రాజకీయ ఉనికి దెబ్బ తింటుందని కొందరు మూరు?లు తమ అభద్రత భావాన్ని చెప్పలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినా కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ సైనికులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కొందుర్గ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, నాయకులు , రఘు నాయక్, ఇబ్రహీం, అరుంధతి, వేంకటేష్, యాదవ్, స్వామి,రాజు, రాములు గౌడ్, యాదయ్య, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ మండపం ఏర్పాటు చేసుకున్న గ్రామ ప్రజలు భక్తులు..



తొలి అక్షరం/రామగుండం: పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లక్ష్మీపురంలో లో కొన్ని రోజుల నుండి సీతారాముల మండపం ఏర్పాటు చేసుకోవాలని గ్రామ ప్రజలంతా ఏకధాటి కచ్చి ప్రతి ఇంటి ఇంటికి భక్తిరూపకంగా ఇచ్చి భక్తుల సాయం తోటి హనుమాన్ దేవాలయం పక్కన మండపం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ... హైందవ ధర్మాన్ని కాపాడే లక్ష్యంతో గుడి నిర్మాణం మండపం ఏర్పాటు చేశామని ప్రజలంతా భక్తి పారవశ్యాలతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాటికొండ రాజబాబు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పోలేపాక పరమేష్ కూతురు ప్రియాంషీ బర్త్ డే

**- పాల్గొన్న మాజీ జెడ్పి ప్లోర్ లీడర్ నెమరుగోమ్ములు ప్రవీణ్ రావు**





పెద్దవంగర, ఫిబ్రవరి 7(తొలి అక్షరం): మండల కేంద్రం లో సాయి గార్డెన్ లో జరిగిన పోలేపాక పరమేష్ కూతురు ప్రియాంషే కూతురు మొదటి సంవత్సరం బర్తడే కార్యక్రమం లో పాల్గొని చిన్నారి ప్రియాంషి ని దీవించి వారికీ భర్త్ డే శు భాకాంక్షలు తెలియచేసినారు ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పి ప్లోర్ లీడర్ నెమరుగోమ్ములు ప్రవీణ్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్. వడ్డేకొతపెల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్. మండల ఆర్ ఎం పి సంఘ అధ్యక్షులు గుల్లపెల్లి సదానందం. శివరాత్రి సంపత్.హుమెన్ రైట్స్ అధ్యక్షులు కుమ్మరి రామ్మూర్తి. రైతు సంఘ అధ్యక్షులు తంగేళ్లపెల్లి మల్లికార్జునచారి. బొల్లు ఉషయ్య. దంతలపెల్లి జనార్దన్. సట్టు యాకయ్య.బొల్లు గణేష్.దంతలపెల్లి శతీష్. రవి తదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ యువతి హత్య కేసును చేదించిన పోలీసులు

**- ప్రేమ పేరుతో మోసం...పెళ్లి నిరాకరించి హత్య చేసిన నిందితుడు అరెస్టు - వివరాలను వెల్లడించిన సిఐ విజయకుమార్**






తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి07: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పోలీసులు ఒక యువతి హత్య కేసును విజయవంతంగా ఛేదించారు.రాకేష్ కుమార్ ఫిర్యాదుతో ఎట్టకేలకు షాద్ నగర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సంజయ్ చంద్ర 2021లో ఫరూక్ నగర్‌లోని ప్రయాగ్ న్యూట్రి ప్రోడక్ట్స్ చాక్లెట్ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. అక్కడే పనిచేస్తున్న జ్యోతి సింగ్తో అతనికి పరిచయం ఏర్పడింది. సంజయ్, జ్యోతిని ప్రేమిస్తున్నానని చెప్పి, ఆమెను శారీరకంగా దగా చేసాడు. తర్వాత, జ్యోతి పెళ్లి విషయాన్ని ప్రశ్నించగా, సంజయ్ ఆమె అభ్యర్థనను తిరస్కరించాడు. 2024 నవంబర్ 28న రాత్రి 9 గంటలకు, సంజయ్ జ్యోతిని ఒక నిర్మానుష ప్రదేశంలోకి తీసుకెళ్లి, బురదలోకి తోసేసి, ఆమె గొంతు నొక్కి హత్య చేశాడు. ఆ తర్వాత, మృతదేహాన్ని మట్టితో కప్పేసి, ఆమె ఫోన్ తీసుకుని తన గదికి వెళ్లిపోయాడు.ఈ కేసును షాద్ నగర్ పోలీసులు శంషాబాద్ డిసిపి బి రాజేశ్, అదనపు డిసిపి రామ్ కుమార్, ఏసిపి రంగస్వామి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ నేతృత్వంలో ఛేదించారు. ఎస్ఐలు సుశీల, శరత్ కుమార్ సహా పోలీసు బృందం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును పరిష్కరించిన పోలీసు బృందాన్ని అధికారులు అభినందించి, వారికి రివార్డులు అందజేశారు.



## ఉద్యానవన పంటల సాగు గురించి రైతులకు అవగాహన కార్యక్రమం




తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 7: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పత్తిపాక గ్రామంలో వ్యవసాయ శాఖ ద్వారా పత్తి పాక లో సమగ్ర యాజమాన్యం ఉద్యానవన పంటల సాగు గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి కే అనురాధ, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీమతి జి సంగీత లక్ష్మి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థలం వరంగల్ పత్తి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి,వీరన్న, బీసీ ల్యాబ్ వరంగల్ ఏడిఏ శ్రీమతి మాధవి, మండల వ్యవసాయ అధికారి ఏ నాగరాజు, ఏఈవోలు ఏ రాజేష్, ఈ రసూల్, ఎస్ రాజేష్,ఎన్ అరుణ్,పత్తిపాక, గ్రామ రైతులు పాల్గొన్నారు. పత్తి పంటకు అధిక సాంద్రత పండించుకునే విధానాన్ని రకాలు అధిక దిగుబడి సాధించు పద్ధతుల గురించి రైతులకు డాక్టర్ వీరన్న తెలియజేశారు. పత్తి మరియు మొక్కజొన్న పంటలలో అధికంగా యూరియా వాడటం వలన కలిగే నష్టాలను రైతులకు తెలియజేశారు. కూరగాయలు పండ్ల తోటలు ఆయిల్ ఫామ్ సాగు విధానం ఎరువుల యాజమాన్యం గురించి ఉద్యానవనాధికారి శ్రీమతి జి సంగీత లక్ష్మి రైతులకు వివరించారు. మొక్కజొన్నలు వచ్చే వేరు తెగుళ్ల మరియు కాండం కుళ్ళు నివారణకు ఉపయోగించే డైకోడెర్మన్ విరిడి తయారీ విధానం వివిధ పంటలలో వాడకం గురించి బీసీ ల్యాబ్ ఏడిఎస్ శ్రీమతి మాధవి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతికి అనురాధ ప్రస్తుతం మొక్కజొన్న పంటలు అధిక మోతాదులో సిఫారసులు సమస్యలు అధికంగా కావడం జరిగిందని, మొక్కజొన్న పంటకు పంట పూర్తి కాలం పూర్తి కాలంనకు ఎకరాకు 4 నుంచి 6 బ్యాగుల యూరియాను వాడాలని వివిధ పంటలలో వచ్చే సమస్యలను నివారణ కోసం గ్రామస్థాయిలో ఏఈఓ ద్వారా సలహాలు సూచనలు తీసుకోవాలని రైతులకు తెలియజేశారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అందె మోహన్ ముదిరాజ్ లకు ఆహ్వానం

**● 9న పండుగల సాయన్న జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం ● ఆహ్వానించిన తాలూకా ముదిరాజ్ సంఘం ● బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు ముదిరాజ్ కమిటీ సభ్యులకు అందరికీ ప్రత్యేక ఆహ్వానం ● ముదిరాజ్ సంఘం తాలూకా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్**



తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి07: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి అందె మోహన్ ముది రాజ్ , కలిసి మహల్ ఎలికట్టలో నిర్వహించే పేదల పెన్నిధి, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న, మరియు భారతదేశపు విద్యా ప్రదాత, దేశ ప్రజలందరూ చదువులో ముందుండాలని కోరుకున్న జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. ఆహ్వానానికి సంతోషించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తాను కచ్చితంగా విగ్రహావిష్కరణకు హాజరు అవుతానని మాటిచ్చారు. షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంగా వెంకటేష్ ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్, ఎలికట్ట గ్రామ అధ్యక్షులు చోడ పురం భీమయ్య బైరమణి మల్లేష్ ముదిరాజ్ మండల్ యువత, బుడ్డ నరసింహ ముదిరాజ్ పిట్టల ప్రదీప్ ముదిరాజ్ వీరితోపాటు గౌరవ సభ్యులు అంచరాములు అందేలయ్య తుపాకుల శేఖర్ ముదిరాజ్ ప్రశాంత్ మంగా మధు భరత్ శ్రీకాంత్ ముదిరాజ్ మరియు ఢిల్లీ శివకుమార్ కే మహేష్ ముదిరాజ్ తదితరులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ ముదిరాజ్ మహల్ ఎలికట్ట తొమ్మిదవ తేదీ ఉదయం కార్యక్రమం విగ్రహావిష్కరణ అందరూ ఆహ్వానితులేనని, ముదిరాజ్ బంధువులందరూ మిత్రులు శ్రేయోభిలాషులు గ్రామాలు,మండలాల టౌన్ కమిటీ పేరుపేరునా అందరు పాల్గొనాలని కోరుతున్నారు.

## మృతి చెందిన నీరజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● విద్యార్థి నీరజ్ తండ్రి హరిభూషణ్ పటేల్‌ను పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే**

**● పార్టీలకతీతంగా అందరితో కలిసి పోతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి07: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర స్కూల్లో బుధవారం నాడు నీరజ్ అనే విద్యార్థి బిల్డింగ్ పైనుంచి దూకి మృతి చెందిన విషయం పట్టణ ప్రజలందరికీ తెలిసిందే. నిన్న గురువారం రోజు మృతి చెందిన నీరజ్ అంత్య క్రియలు నిర్వహించారు. కొన్ని అనివార్య కారణాల వలన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరు కానందువలన ఈరోజు పార్టీలను పక్కకు పెట్టి మానవతా దృక్పథంతో నీరజ్ తండ్రి అయిన షాద్నగర్ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కొరమోని హరి భూషణ్ పటేల్ ను పరామర్శించి, ఆయన కొడుకు మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. చేతికొచ్చిన కొడుకు చనిపోతే ఆ బాధ ఎవరికైనా వర్ణనాతీతమైందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పోలేపల్లి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇబ్రహీం, పురుషోత్తం రెడ్డి, న్యాయవాది మాధవులు, ఈశ్వర్ కాలనీ ప్రవీణ్, చంద్రశేఖర్, కాంగ్రెస్ యువ నాయకుడు ముబారక్ ఖాన్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం రుషికేష్, భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ కౌన్సిల్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ నాగరాజు





తొలి అక్షరం/నర్సింహుల పేట ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని సంక్షేమ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి తహసీల్దార్. నాగరాజు అనంతరం ఆయన మాట్లాడుతూవిద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.పలు హాస్టల్లో భోజనాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని భోజన ఏజెన్సీ వాళ్లకు సూచించారు. విద్యార్థులకు సకాలం లో భోజనం పెట్టకపోయినా, మెను పాటించకపోయినా తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్నభోజన నాణ్యతను ఎస్సీ బీసీ హాస్టల్లో వార్డలను తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధి మేమే చేశాము ప్రజలు ఆశీ ర్వదించారు

**● షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్**




తొలి అక్షరం/చౌదరీ గూడ, ఫిబ్రవరి 07: రంగారెడ్డి జిల్లా,జిల్లేడు చౌదరీ గూడ మండల కేంద్రములోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో షాద్నగర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత పదయేళ్లు పరిపాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2 ఏళ్లు కరోనా సమయంలో ఎంతో ఇబ్బందులను ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులు వచ్చిన. పట్టణాలు గ్రామాలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులను చేసి చూపించామని ప్రతి గడపగడపకు కేసిఆర్ అందించిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందినవి అని. ఏవీ తెలుసుకోకుండా రాజులగరు ఎమ్మెల్యే ఈ మధ్యన చౌదరిగుడా మండలానికి వచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టించిన రైతు వేదిక లో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చౌదర్ గూడా మండలంలో ఇలాంటి అభివృద్ధి పనులు చేయలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నే చౌదర్ గూడా మండలం ఏర్పడి నది అని, ప్రత్యేక కొత్త గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లో కేవలం లాల్ పహాడ్ నుంచి చలివేంద్రం పల్లి వరకు, ఒక రోడ్డు మాత్రమే ఉంది అని ఎమ్మెల్సీ నేను చేసిన కృషి వల్ల తూంపల్లి నుండి గుర్రంపల్లి వరకు బిటీ రోడ్డు, లాల్ పహాడ్ నుంచి తుమ్మలపల్లి వరకు వరకు బిటి రోడ్డు, ముష్టిపల్లి నుంచి అయ్యవారిపల్లి వరకు బీటి రోడ్డు, గంగన్నగూడ నుంచి గుంజలపాడు వరకుబిటి రోడ్డు, తుమ్మలపల్లి రోడ్డు నుంచి వలంపల్లికి బీటీ రోడ్డు, వాచాతాండకు బీటీ రోడ్డు, మిగతా గ్రామాలకు కూడా బీటీ రోడ్లలో అప్పుడే మంజూరు చేయడం జరిగిందని, కాసుల బాద్ నుంచి కాసుల బాధ్ నుండి తండా వరకు బిటి రోడ్డు, చౌదర్ గూడా నుంచి పద్మారం ద్వారా వీరన్న పేట వరకు వరకు bt రోడ్డు, ఇవే కాకుండా చౌదర్ గూడా మండల హెడ్ క్వార్టర్ లో సీసీ రోడ్లు, మిగతా అన్ని గ్రామాలలో కూడా సిసి రోడ్లు వేయడం జరిగింది అని, మండలంలో కరెంటులు ఇబ్బందులు ఉండదని చౌదర్ గూడా లో నూతన సబ్స్టేషన్, తుమ్మలపల్లి లో కొత్త సబ్ స్టేషన్, పూర్తి కాబడినవి అని గుంజలపాడు లో మంజూరు కాబడినదని , అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ఫార్మర్లను ఇప్పించడం జరిగింది అన్నారు. మిషన్ భగీరథ నీళ్లను అన్ని గ్రామాలకు అందించి వాటర్ ట్యాంకులను పూర్తి చేయడం జరిగింది అన్నారు, ఇంద్రానగర్లో బీసీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని. అక్కడ రానున్న రోజుల్లో కేజీటి కేజీ టు ప్లీజ్ వరకు విద్యను అందించాలని గురుకుల పాఠశాలను తేవడం జరిగింది అన్నారు, పైన చెప్పిన అభివృద్ధి పనులను చూడకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం అంజయ్య యాదవ్ గారు ఏమి పని చేయలేదు అని వ్యంగంగా మాట్లాడడం ఆయన వ్యక్తిత్వానికి వదిలేస్తున్నామని కళ్ళు ఉండి చూడలేని వారుగా ఊహించుకోవాల్సి వస్తుందని ఏం అభివృద్ధి చేశామో సామాన్య ప్రజలను అడిగిన కూడా చెబుతారని కొత్త ప్రభుత్వం కొత్త కొత్త పనులను మంజూరు తీసుకొచ్చి అభివృద్ధి చేసినాక మేము చేసినాము అని చెప్పుకోవాలని , గొప్పలు చెప్పుకోవడం మంచిది కాదని మంచి చెడు చూసేది ప్రజలే అని వారే న్యాయ నిర్నె తలుఅని బాధ్యతగల వ్యక్తులు మాట్లాడేటప్పుడు సహనం కోల్పోయి మాట్లాడద్దు అన్నారు... మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లేడు చౌదర్ గూడా, కొందుర్గు BRS పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఆఫీస్, శ్రీధర్ రెడ్డి, అబ్దుల్ జబ్బర్, నర్సింగ్ రావు, బాబురావు సత్య ప్రమోదరావు, అజ్మీర్, సలీం, అదే వస్తది పాండు యాదవ్, శేఖర్, రామచంద్రయ్య, అమీర్, యాదవ్, మురళి, మల్లేష్, ఘనపూర్ నర్సింలు, గొల్ల శీను, సత్యం, వెంకట రాములు, జాంగిర్ తదితరులు ఉన్నారు.

## సింగపూర్‌లో ఆధునిక సింగపూర్ నిర్మాణ ప్లానర్స్‌ను కలిసిన డాక్టర్ రవీందర్ రెడ్డి



తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి07: సింగపూర్ లోని సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో జరుగుతున్న అంతర్జాతీయ సెమినార్లో పాల్గొనడానికి వెళ్లిన డాక్టర్ రవీందర్ రెడ్డి ఈరోజు సింగపూర్ ఆధునిక పట్టణ నిర్మాణంలో పాల్పంచుకున్న ఆర్కిటెక్చర్లయిన చుమింగ్ ఫూ, మిస్టర్ లిం లిప్ చుహాన్ లను కలుసుకోవడం జరిగింది. సింగపూర్లో ఏర్పాటుచేసిన సముద్ర భాగంలో ఏర్పరిచిన భూభాగం గూర్చి నగరాన్ని విస్తరించడంలో తోడ్పడిన ఆర్కిటెక్చర్లను ఈరోజు డాక్టర్ రవీందర్ రెడ్డి కలవడం జరిగింది. తక్కువ భూభాగం ఉన్నటువంటి సింగపూర్లో పెరిగే జనాభా కు అనుగుణంగా ఎలా అభివృద్ధి చేస్తారు అనే అంశం గురించి అడిగితే మేము వర్టికల్ గానే డెవలప్ అవుతాము అని చెప్పడం జరిగింది అందుకే సింగపూర్లో అంత పెద్ద బిల్డింగ్స్ ఉంటాయని చెప్పడం జరిగింది. భారత దేశంలో, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతంలో పెరిగే జనాభాకు ఈ రిక్లమేషన్(నీటిని పూడ్చి భూమి తయారు చేయడం) ఎలా పనికొస్తుంది అనే అంశం పైన చర్చ చేయటం జరిగింది.ఇందులో సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ టాం, ఐడి బిలాయి డైరెక్టర్ రాజీవ్ రాకేష్ గారు కూడా పాల్గొన్నారు. అలాగే ఇతర విశ్వవిద్యాలయం అధ్యాపకులు పేపర్ ప్రజెంటర్లు పాల్గొన్నారు.